



ఖమ్మంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వద సభకు హాజరైన జనం, ప్రసంగిస్తున్న అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

# ఢిల్లీకి గులామ్ అవుదామా..?

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. ప్రజా ఆశీర్వద సభల్లో సీఎం కేసీఆర్

- ఖమ్మం నగరంలో ఐటీ టవర్ ఊహించామా.?
- ఈ ప్రాంతానికి కరకట ధమనుల పీడ వదిలింది..
- ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసిందో.. ప్రజలకు తెల్వదా..?
- బీఆర్ఎస్ నడకేందో పేదలు, రైతులకు తెలుసు
- కొత్తగూడెంలో 16,769 ఎకరాల పోడు భూములు పంచాం
- కేసులు ఎత్తేశాం.. రైతుబంధు, బీమా ఇస్తున్నాం
- సింగరేణి నడకను మార్చినం.. 3శాతం ఇంక్రిమెంట్ ఇచ్చినం
- రాబోయే యుగం ప్రాంతీయ పార్టీలదే
- మీరంతా చైతన్యవంతులు.. ఆలోచించి ఓటేయాలి

మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. అందులో డౌట్ లేదు.. అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్, కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి వనమా వెంకటేశ్వర్‌రావుకుమ ద్దతుగాని ర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం నగరంలో ఐటీ టవర్ వస్తుందని కలోనైనా ఊహించామా..? కమిట్‌మెంట్‌తో పనిచేసినం.. విద్య, వైద్యం, రవాణారంగం, తాగు, సాగునీటి రంగం, విద్యుత్ రంగంలో అద్భుతమైన ప్రగతినిసా ధించాం. గతంలోజ రిగిన అభివృద్ధి.. ఇప్పుడు జరిగిన అభివృద్ధిని బేరీజు చేయాలి. కొత్తగూడెం జిల్లాలో 16,769 ఎకరాల పోడు భూమి పట్టాలను 4500 గిరిజన కుటుంబాలకు అందజేశాం. రైతుబంధు, రైతు బీమా ఇస్తున్నాం. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే.. పాత ఖమ్మం బంగారుతున కలా తయారైతది.50 ఏండ్లలో కాంగ్రెస్ పాలనలో కాని పనులు చేసినం. అమ్మపేరు.. బొమ్మపేరుచెప్పి..త రతరాలను ంచి దళితులను అణచివేత, వివక్షకు గురిచేశారు. స్వతంత్రం వచ్చిన కొత్తలోనే స్పెషల్ ప్రోగ్రామ్‌తీ సుకువస్తే.. ఇవాళ ఈ దుస్థితి ఉండేది కాదు. ఉద్యోగ సోదరులకు మనవి చేస్తున్నా..మీర ందరూ గత ప్రభుత్వాలను చూశారు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా ఎలా వెళ్తున్నామో తెలుసు. దేశంలోనే తొలిసారిగా పీఆర్సీ ఇస్తే.. దాంతో సమానంగా జీతాలు పెంచింది చూశారు.అభి వృద్ధిచేసే టోళ్లకు కాదని తుమ్మలు, తుప్పలు తెచ్చుకుంటే మీకే తుమ్మ ముళ్లు గుచ్చుకుంటయ్.తొ మ్మిదిన్నరఏం డ్లలో తెలంగాణ ఎలా మారిందో మీ కండ్లముందే ఉన్నది. వీటన్నింటిపైఆ లోచించి.. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయండి. అని కేసీఆర్ అన్నారు.

యువకులుసిం గరేణిచరి త్రతె లుసుకోవాలి. 134స ంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి వంద శాంతంతె లంగాణ సొత్తు. సమైక్య రాష్ట్రంలోచేత గాని దద్దమ్మ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తెచ్చి 30-40 ఏడ్లు అప్పులు తిరిగి చెల్లించకపోవడంతో కేంద్రానికి49శా తం వాటా వెళ్లింది. సమైక్య రాష్ట్రంలో సింగరేణి టర్నోవర్ రూ.11వేల కోట్లు ఉంటే.. తెలంగాణ వచ్చిన తర్వాత రూ.33వేల కోట్లకుతీ సుకుపోయినం.నూ తన నియామకా లతో సింగరేణి యువ కార్మికులతోకళ కళలాడుతున్నది. 22వేల మందికి ఇండ్ల స్థలాలుఅం దజేశాం. ఆనాడు డిపెండెంట్‌ఉ ద్యోగాలుఊ డగొట్టిందే కాంగ్రెస్ యూనియన్.బీఆ ర్ఎస్‌ప్రభుత్వంవచ్చినంకనేపున రుద్ధ రించాం. 15,256 మందికి ఉద్యోగాలిచ్చాం. ప్రమాదవ శాత్తు కార్మికులుచని పోతే నాడు రూ.లక్ష ఇచ్చేది.. ఇప్పుడు రూ.10 లక్షలు ఆర్థిక సాయంఅం దజేసిఆ దుకుంటున్నాం. దసరా కానుకగా.. ఆనాడు కాంగ్రెస్ రూ.70 కోట్లు కార్మికు లకు పంచితే.. నేడు రూ.700 కోట్లు కార్మికులకుప ంచినం.

ఢిల్లీ గులామ్‌ల కింద ఉండి.. మనం కూడా గులామ్ అవుదామా..? అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏనాడైనా తెలంగాణ జెండా ఎత్తినయా..? తెలంగాణ ఉద్యమాన్ని ఎప్పుడన్నా భుజానికి ఎత్తుకున్నయా..? మనం ఎత్తుకున్నప్పుడు మనల్ని అవమానించారు.. కాల్చి చంపారు.. జైళ్లలో పెట్టారు.. అలాంటోళ్లకు తెలంగాణ మీద ఎందుకు ప్రేమ ఉంటది. ఈ రోజు ఖమ్మం గడ్డపై చెబుతున్నా.. రాబోయే యుగం ప్రాంతీయ పార్టీలదే. ఎక్కడివారు అక్కడ ఉంటేనే.. ఆ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుతారు. కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు..





కొత్తగూడెంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వద సభలో ప్రసంగిస్తున్న అభ్యర్థి వనమావెం కటేశ్వర్‌రావు,హా జరైన ప్రజలు